వున్న అతనిలో మార్పు వచ్చింది. మనిషి నిటారుగా కూర్చున్నాడు.

శశి చేతిముని వేళ్ళతో వెంటిలేటర్ అంచు పట్టుకుని పుల్ అప్ తీసినట్లు భుజాలు పైకి పోనిచ్చి రూమ్ లోపలకు చూస్తున్నాడు ఇంతసేపూ తొండలా అతనలా ఎంతసేపయినా వుండిపోగలడు. బిగబట్టిన కండరాలతో క్రాంపులు రాకుండా వుండటానికి ప్రాణా యామం ఎక్సర్ సైజులు అదే పొజిషన్‌లో వుండి కొనసాగించాడు. పది పన్నెండు గంటలు అదే పొజి షన్‌లో వుండి సమయం వచ్చినప్పుడు కిందకు దూకి, మరుక్షణమే శరీరంలోని కండరాలన్నీ స్వాధీనం లోకి తెచ్చుకోగల శిక్షణ పొందివున్నాడు శశి!

షుమారు రెండు గంటల నుండి తొండలా వెంటి లేటర్‌ను కరచుకుని వుండి కూడా చేతుల కండరాలు, భుజాల కండరాలు, ఛాతీ, మెడ కండరాలలో గ్లాని కలుగకుండా ప్రాణాయామం ఎక్సర్ సైజులు చేస్తూ మెదడుకు తగు రక్త ప్రసరణ పోయేట్లు జాగ్రత్తలు తీసుకుంటూనే వున్నాడు!

కాని మానవుడు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అనుకోని, వూహించని అవాంతరాలెదురవుతూనే వుంటాయి! వెంటిలేటర్ పక్కన గూడు కట్టిన సాలీడు తన గూడు పక్కన రెండు గంటల నుండి కొత్తగా వచ్చిన అడ్డుగోడను తనిఖీ చేయాలనుకుంది.

ముడుచుకున్న కాళ్ళను సాగదీసుకుని నెమ్మదిగా ముందుకు సాగింది. వుంగరాలు తిరిగిన శశి జుట్టు లోపలకు చొచ్చుకు వెళ్ళి కాసేపట్లో విశాలమైన అతని నుదుటిపైన ప్రవేశించింది. ఎదురులేని చదును ప్రదేశంపై చకచకా నడచిన సాలీడు దట్టమైన శశి కనుబొమలు ఎదురైౖ దారి మళ్ళించి రెండు కనుబొమల మధ్య భాగంలోంచి ముక్కు పైభాగం .పై ప్రవేశించింది. చకచక ముక్కు మధ్య భాగంలో నడుచు కుంటూ వెళ్ళి కొనదేరిన అతని నాసికాగ్రాన్ని జేరింది. రానున్న వుపద్రవాన్ని పసిగట్టి వూపిరి బంధించి వేశాడు శశి. ఉఛ్వాసనిశ్వాసాలాగిపోతే సాలీడు ముక్కుపుటాల లోనికి వెళ్ళకుండా కిందకు దిగి వెళ్ళిపోతుందని ఆశించాడతను. నాసికాగ్రం నుంచి పై పెదవి పైకి పాకిన సాలీడు మీసం వెంట్రుకలను చూచి ఎందుకో కిందకు దిగకుండా చల్లగా వున్న కుడి నాసికా పుటం లోనికి చొచ్చుకు వెళ్ళసాగింది!

శశి అంతకాలంగా పొందిన కఠిన శిక్షణగాని, ప్రాణాయామంగాని సాలీడు ఆకస్మికంగా కల్గించిన అవాంతరం నుండి అతన్ని రక్షించలేక పోయాయి. అసంకల్ప ప్రతీకార చర్యగా వచ్చిన పెద్ద తుమ్ముతో సాలీడు ముక్కు రంధ్రం నుండి వెలుపలకు వెళ్ళి పడ్డది! కాని అప్పటికి, జరుగవలసిన అనర్థం జరుగనే జరిగింది!

ఎలర్టుగా వున్న భీంసింగ్ తుమ్ము శబ్దం విని వెంటిలేటర్ వైపు చూచాడు. ఆ క్షణాన శశి తల కిందకు దించాడు! ఏమీ కన పడక పోయినా భీంసింగ్ వూరుకోలేదు. లేచి వెళ్ళి గది అవతల తనిఖీ చేసిరావాలను కున్నాడు.

తల దించుకున్న శశికి, భీంసింగ్ కుర్చీలోంచి లేచిన

## రచయిత ఆటోగ్రాఫ్‌తో మీకు

## 'అమృత కలశం'

విజయవాడ, పద్మాలయా పబ్లికేషన్స్ వారి 'నవలా నవమోహిని' పథకంలో రు. 3000/- బహుమతి పొందిన 'అమృత కలశం' నవలపై యువతీ యువకుల అభిప్రాయాలను 'లేఖల' రూపంలో ఆహ్వానిస్తున్నాము. ఈ నవల పూర్తయేలోగా వచ్చిన వారం వారం ఒక ఉత్తమ అభిప్రాయ లేఖకు ప్రచురణకర్తలు 'అమృతకలశం' నవల పుస్తక రూపంలో వెలువడిన వెంటనే రచయిత డాక్టర్ కె. రవీంద్రబాబు ఆటోగ్రాఫ్‌తో మీ చిరునామాకు అందజేస్తారు.

—ఎడిటర్

